# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

పత్రికా ప్రకటన. తేదీ.07.12.2024.

**<u>మెగా టీచర్స్ మరియు పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న నగర పోలీస్ కమీషనర్ శ్రీ. ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు. మరియు జిల్లా కలెక్టర్ శ్రీ జి.లక్ష్మిషా ఐ.ఏ.ఎస్.గార్లు</u>**

ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ నిర్వహించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో అధికారులు పర్యవేక్షణలో విద్యార్థుల సమగ్ర ప్రగతి పత్రాలపై విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించడం జరుగుతుంది. తద్వారా విద్యార్థుల హాజరు, విద్యా సంవత్సరంలో వారి పురోగతి, విద్యార్థుల ప్రవర్తన, నైతికత, నైపుణ్యాలు, క్రమశిక్షణ, ఇంట్లో, పాఠశాలలో వ్యవహరించే తీరుపై తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఒకరికొకరు చర్చించుకునే గొప్ప అవకాశాన్ని ప్రభుత్వం వారు కల్పించడం జరిగింది.

ఈ నేపథ్యంలో ఈ రోజు పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారి ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు అందరూ ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిదిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో జరిగే ఈ మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ లలో పాల్గొని విద్యార్థినీ విధ్యార్థులకు, వారి తల్లిదండ్రులకు గంజాయి, డ్రగ్స్ మొదలగు మత్తుపదార్ధాల వలన కలిగే అనర్ధాల గురించి, ఈ మధ్య కాలంలో జరుగుతున్న డిజిటల్ అరెస్ట్, సైబర్ నేరాలు, సోషల్ మీడియా ద్వారా సైబర్ నేరాలు ఏవిధంగా జరుగుతున్నాయి మరియు తీసుకునే జాగ్రత్తలు గురుంచి, మానవ అక్రమ రవాణా, POCSO యాక్ట్ గురించి, డైయల్ 100, 112, సైబర్ సిటిజన్ యాప్ మరియు LHMS యాప్ వలన కలిగే ఉపయోగాలు గురించి, విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం అనే విషయాల గురించి, మహిళా సంబంధిత నేరాల గురించి అవగాహన కల్పించాలని ఆదేశాలు జారిచేశారు.

ఈ సందర్భంగా ఈ రోజు సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ పరిదిలోని ఏ.కే.టి.పి.ఎం. ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ లో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారు మరియు జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మిషా, ఐ.ఏ.ఎస్.గార్లు ముఖ్య అతిధులుగా పాల్గొని విద్యార్థినీ విధ్యార్థులకు, వారి తల్లిదండ్రులకు డ్రగ్స్ మొదలగు మత్తుపదార్ధాల వలన కలిగే అనర్ధాల గురించి, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించడం జరిగింది.

ఈ నేపథ్యంలో పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ. పి. ఎస్ గారు మాట్లాడుతూ......... ఇలా ఈ రోజు ప్రభుత్వ పాఠశాలకు రావడం చాలా ఆనందంగా ఉంది. మేము కూడా ఇలాంటి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవడం జరిగిందని, ఇదే స్కూల్ పదవ తరగతి వరకు చదువుకుని ఇప్పుడు ఒక స్టార్టప్ కంపెనీ ఏర్పాటు చేసి చాలా మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి వచ్చారు అలాగా ప్రతి ఒక్క విద్యార్థి అలాంటి వారిని ఆదర్శంగా  తీసుకుని చక్కగా చదువుకోవాలని తెలియజేసారు. ఇది చాలా మంచి స్కూలు సుమారు 1600 మంది వరకు విద్యార్థులు ఈ స్కూల్ నుంచి చదువుకుంటున్నారని ప్రతి సంవత్సరం మంచి మంచి స్టేట్ ర్యాంకులు వస్తాయని  తెలిసింది, దీనిలో భాగంగా ప్రభుత్వం వారు తలపెట్టిన ఈ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో భాగంగా పోలీస్ వారి తరుపున అవగాహన కల్పించడానికివచ్చినట్లు, విద్యార్థులు ఎవరు కూడా గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు చేసుకోకూడదని, ఎవరికైనా గంజాయి, డ్రగ్స్ మొదలగు మత్తుపదార్థాల సమాచారం తెలిస్తే వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు గాని, దగ్గరలోని పోలీస్ వారికి గాని తెలియజేయాలని తెలిపారు. అదేవిధంగా  విద్యార్థులు ఇబ్బంది పడకుండా పోలీస్ బీట్లను కూడా ఏర్పాటు చేయడంతోపాటు విరివిగా బీట్లను ఏర్పాటు చేసి ఈ పాఠశాల పరిసర ప్రాంతాల్లో చక్కటి వాతావరణం ఉండేలా చూస్తామని తెలిపారు.  ఈ స్కూల్ కి పోలీస్ తరుపున కావాల్సిన మౌలిక వసతులను సమకూర్చడానికి ఎల్లవేళలా ముందున్నామని తెలియజేసారు.

అదే విధంగా ఈ మధ్య కాలంలో జరుగుతున్న డిజిటల్ అరెస్ట్, సైబర్ నేరాలు, సోషల్ మీడియా ద్వారా సైబర్ నేరాలు ఏవిధంగా జరుగుతున్నాయి మరియు తీసుకునే జాగ్రత్తలు గురుంచి, మానవ అక్రమ రవాణా,  POCSO యాక్ట్ గురించి, డైయల్ 100, 112, సైబర్ సిటిజన్ యాప్ మరియు LHMS యాప్ వలన కలిగే ఉపయోగాలు గురించి, విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం అనే విషయాల గురించి, మహిళా సంబంధిత నేరాలు మొదలగు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ....... తల్లిదండ్రులకు తమ తమ పిల్లల గురించి తెలుసుకోవడానికి ఈ టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ చాలా ఉపయోగపడుతుందని, భవిష్యత్ తరాల్లో పిల్లలు ఏం అవ్వాలనుకుంటున్నారనేది తల్లిదండ్రుల కంటే టీచర్స్ కి ఎక్కువ తెలుస్తుంది కాబట్టి ఇటువంటి మీటింగ్స్ తరచుగా జరుగుతూ ఉండాలని, అదేవిధంగా ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించడం జరుగుతుందని ఇంకా ఎక్కువగా ఇటువంటి సైబర్ నేరాలపై అవగాహన కల్పించి ఏ ఒక్కరు కూడా సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.

* * *